# దెబ్బతిన్న దెయ్యం

రచన:
శ్రీ సి. కె. ఆనందరాజ్.

నల్లని పొగను గ్రక్కుతూ మెల్లగ లోకల్ ట్రైన్ తిరుపతిలో ఆగింది. పెద్దగడియారంలో గంట యేడవుతూంది. నే నెక్కినపెట్టెలో నాకు దప్పితే మరెవ్వరికీ త్రావులేదు. అందరూ తిరుపతి మ్రొక్కులుకాబట్టి గడ్డాలు మీసాలతో వున్నారు. ఇక యెక్కేవాళ్ళను చూస్తే అందరూనున్న గగుళ్ళు జేయించుకొన్నవాళ్ళే, బండికి బయటనున్నవారు తమపెట్టే బేడను కిటికీల్లోనుంచి లోపలికి తోసుకుంటూ అడ్వాన్సు తీసి రిజర్వేషన్ చేయించుకుంటున్నారు. ఇంతమంది మధ్యలో నా సూట్ కేస్ జారిపోకుండా గట్టిగ పట్టుకొని క్రిందకు దిగేశాను. నాల్గుసంవత్సరాల తరువాత నా స్వస్థలాన్నిచూసి పండుజేసుకున్నాయ్ నా కళ్ళు. ఈ నాల్గుసంవత్సరాలూ మద్రాస్‌లో వున్నా, యే అమెరికాకో వెళ్ళి వచ్చినట్లు ఇప్పుడే మాతృభూమిని చూస్తున్నట్లు ఫీలయింది నా మనసు. తేనెలొలుకు తెలుగుపలుకులతో తిరుమలేశుని తిరునామన్ని తెరిపిలేకుండా గోవిందా! గోవిందా యని జపించే భక్తులను చూస్తూ ఆనంద-భాష్పాలు రాలుస్తున్నాయ్ కళ్ళు. ఎదుట యేడుకొండల దీపాలు కొండనుంచి క్రిందవరకు ముత్యాలవరుసలా కనిపిస్తున్నాయ్. చేరవలసిన చోటు దూరంలోవున్నా నాకాళ్ళు నేలమీదనే నడచి వెళ్ళాలంటోంది. రిక్షాకూడా వుంచుకోక నడిచి వెళ్తున్నాను. సరిగ్గా గంట 8-30. అరమైలు నడిచాను.

క్రింద తిరుపతిలో శ్రీ పురం సైకిల్ నారాయణస్వామిగారంటే తెలియనివారు లేరు. వారు నాకు పితృసమానులు, ఉదార స్వభావులు, వారియొక్క రెండవ కుమారుడైన 'హరి'కి పెళ్లని నాకు ఆహ్వానాన్ని పంపారు. కాబట్టి నారాయణస్వామిగారి యిల్లు దప్పితే మరెవరి యిల్లు ఆ ప్రాంతంలో లేవు. ఆ ప్రాంతమంతా నా 'స్వామివారిదే' ఈ శ్రీపురం ఊరికి ఒక మైలు దూరంగా వుంది. కొండకు వెళ్లేదార్లో దప్పితే మరేప్రక్క లైట్లు లేవు. ఇక నేను చేరవలసిన ప్రాంతం నాల్గు ఫర్లాంగులైన్నా, ఆకాశంలో నల్లని మేఘాలు నడయాడుతున్నాయ్, అంతలో ఒకడు నాప్రక్కగావచ్చి 'యెక్కడి వెల్తున్నారు బాబూ' అన్నాడు 'శ్రీ పురం వెళ్తానని చెప్పాను.' ఇప్పుడు వెళ్తున్నారా! ఈ ప్రక్క దెయ్యాలున్నాయ్ బాబు జాగ్రత్త చూసి వెళ్ళండి అన్నాడు, 'దెయ్యాలున్నాయన్న నమ్మకం నాకు లేదు కాబట్టి' సరి చూసే వెళ్తానయ్యా అంటూ నవ్వుకుంటూ ముందుకు వెళ్ళాను. ఇంతలో చిన్న చిన్న చినుకులు పడటం ప్రారంభమయింది. ఊరుదాటేశాను చిన్న అడవిలాంటి ప్రాంతంలో నడుస్తున్నాను. గంట 10 కొట్టడం విన్పించింది. పెద్ద వర్షం పడటం ప్రారంభమయింది. రోడ్డు కిరువైపుల ఊడలు దిగిన మఱ్ఱిచెట్లు దెయ్యాలా అనిపిస్తున్నాయ్, కొన్ని ఊడలు నడిచే నాయొక్క తలను తాకుతున్నాయ్. పేంటు, షర్టు వర్షానికి తడిసిపొయ్యాయి. వున్నట్లుండి లైట్లన్నీ ఒక్కసారిగా ఆరిపోయాయి. మెఱుపుల వెలుగులో నడుస్తున్నాను. గుబురుగానున్న చెట్లమధ్య నడుస్తుంటే యేదో దిగులుగా వుంది. వున్నట్లుండి పెద్ద

(తరువాయి 26వ పేజీలో)

(6వ పేజీ తరువాయి)

ఉదాహరణకు బొగ్గువంటి సరకు తీసుకోండి. ఇది దేశమంతటా అవసరం. ఇళ్ళలోనూ, ఫ్యాక్టరీలలోనూ కూడా బొగ్గు కావాలి. రైల్వేలు తమకయ్యే అసలు ఖర్చునుబట్టి బొగ్గుకు రవాణా ఛార్జీలు వసూలు చేసినట్లయితే, గనులకు దూరంగా ఉన్న ప్రాంతాలలో బొగ్గు ధర పెట్టలేనంతగా పెరిగిపోతుంది. కాని రైల్వేలు తక్కువ రేట్లకు బొగ్గు రవాణా చేయడంవల్ల దూరప్రాంతాలలోకూడా బొగ్గు ధర ఎక్కువగా పెరగలేదు.

ప్రజలకు సేవచేయటం రైల్వేలు ధ్యేయంగా పెట్టుకొన్నాయి. రైల్వేలు ఈనాడు అమూల్యమైన జాతీయ సంపదగా గణనకు వచ్చాయంటే, ప్రజల వత్తాసుతో ప్రజల సొమ్ముతోనే వాటిని ఈవిధంగా అభివృద్ధిపరచడం సాధ్యమైంది.

---

(16 వ పేజీ తరువాయి

కురా...!' అన్నాడు రాజు. 'ప్రభూ... మీరు త్రాసు పంపితే దాన్లోపెట్టి పంపుతాను...!' అన్నాడు తడుముకోకుండా చతురత. దాంతో రాజుగారు నోరు తెళ్ళబెట్టి సింహాసనంలో కూలబడిపోయాడు,

---

(14వ పేజీ తరువాయి)

లేచి బస్సు దిగే వాకిలి దగ్గరకొచ్చి నిల్చున్నది. డ్రైవర్ చటుక్కున బ్రేకులు వేసేసరికి ఆ బస్సు ఒక్క ఊపు ఊగింది. ఆవిడకు పట్టుతప్పి పడబోయినంత పనైంది ఎవరో దృఢమైన హస్తాలతో ఆమెను పట్టుకొని పడకుండా కాపాడారు.

తనను ఆ ప్రమాదంనుంచి తప్పించిన వ్యక్తి ఎవరో చూడకుండానే ఆమె, ఆ వ్యక్తికి ధన్యవాదాలు చెప్పింది. సరిగ్గా తన వెనుకటి అనుభవంలాగే వుంది యీ ఘట్టమూ. ఆవిడ బస్సు మెట్లమీదనుంచి దిగుతున్నప్పుడు: సగం ఖాళీగావున్న ఒక ట్రాముకారులో తను తన యవ్వనపు రోజులలో ఊచా కోటు వేసుకొని వెళ్ళుతుండగా జరిగిన ఘటన స్పష్టంగా కళ్ళకు కట్టినట్టయింది. దృఢమైన చేతులు ఆమెను పడిపోనివ్వటం లేదు. ఇన్నేళ్ళు జరిగినా ఆ ఘట్టం యీ క్షణాన జరుగుతున్నట్లుగా వుంది ఆమె కళ్లకు. పొట్టి తోలు కోటు చెయ్యికూడా ఆమె కళ్లముందున్నది. అది ముదురు గోధుమ రంగుతో కదలి ఆడుతున్నది. ఆమె బస్సులోంచి పడిపోకుండా కాపాడిన యువకుడు అక్కడే నిల్చొని ఉన్నాడు. ఆమె అతని వంక చూడటం గమనించి ఆ యువకుడు 'ఏమండీ మీరు పడిపోకుండా పట్టుకొనేటప్పుడు, ఏమన్నా నొప్పి కలిగించానేమో నాకు తెలియదు. ఏదన్నా లోపమునిపిస్తే' అని, ఆ వాక్యం పూర్తి చెయ్యకుండానే ఒక చిరునవ్వు నవ్వి, తప్పు చేసిన వ్యక్తిలాగా తొట్రుపాటుతో తలవంచుకున్నాడు.

'ఏం అనుకోను లెండి' అని ఆమెల యువకుడికి ధన్యవాదాలు చెప్పి. ఒక విధమైన ఉత్సాహంతో ఆ తోపలో చెట్ల మధ్యనుంచి నడువసాగింది. జబ్బుపడి లేచిన ఆవిడకు ఆ బంగారు సూర్యకాంతి. మొదలు తుదిలేకుండా పైన పరచుకొని వున్న ఆకాశం ప్రాణం పోసుకున్నట్టుగా ఉన్నదేమో? ఒకనాటిలా ప్రతిదీ కొత్తగా చివురొత్తుతున్నదేమో. తన జీవితంలో ఈ తోపలోనే ఆమె ఒక నూతన మట్టంలోకి అడుగు పెట్టింది. తన మనస్సుకు హత్తుకొని పోయిన యీ తోపలో ప్రతిదీ ఆమె మనస్సులో చిరు చివుళొత్తుతూనే ఉన్నది.

---

Edited and Pu blished by A.N. Raghavachar, No, 32, Krishnappa Naick Tank St,Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press. No. 39, Anderson St. Madras 1